ఆంధ్రభూమి వినోదవాఙ్మయసంపుటి

ఆదివారం 21-3-1971

మణిపూస

మంజుల నర్తనశాలలో అడుగు పెట్టే సరికి అక్కడ రామవాచార్య వేతులో పట్టుకున్న బొగిలాను చూపించి ఏకా చెబుతున్నారు ఎదురుగా తివాసీమీద కూచున్న శిష్య బృందానికి.

"రామ్మారా! మంజులాదేవి! వన బృందం సేపాలో (పదర్శనలు యివ్వటానికి (పయత్నం అనుకుంటింది (రైలే. పాటలు అనుమతి పత్రాలు వంపారు" అన్నారు రామవాచార్య "చాలా సంతోషమండీ" అన్నది మంజుల హాలులో ఎదురుగా ఉన్న నిలువెత్తు నటరాజ విగ్రహానికి నమస్కరించి వచ్చి తివాసీ మీద కూర్చున్నది.

రమణ నటరాజు కుమార్, సోమేశ్వర్ కూడ అక్కడే ఉన్నారు. కమలా బాయి యింకారాలేదు.

"పద్నాలుగు నాడే బయలు దేరాలి మనం." అన్నారు రామవాచార్య

"వ్యవధి చాలదేమో!" అన్నది మంజుల

"అన్నీ సిద్ధంగానే ఉన్నాయిగదమ్మా! (పభుత్వం వారితో పని మరి ఉన్న వ్యవధిలోనే మనం తయారు కావాలి" అన్న గురువుగారి మాటలకు మిగిలిన వారిదరూ అంగీకరించారు

"నర్తనశాల"ఒక ఆదర్శవంతమయిన నృత్యకళా కేంద్రం కళ కళకోసమే కాకుండా (పజలకోసం కూడా నని నాట్యాచార్య రామవాచార్య నమ్మకం. ఆ (పదర్శనంతోనే ఆయన భారతీయ నృత్య కళలో ను వసిద్ధమయిన ఈ చిన్నారి నాట్యము నేర్చుతూ అనేక మంది శిష్యులను తయారు చేశారు

నాట్యం నేర్పటమేకాకుండ అప్పుడప్పుడు తన బృందంతో (పదర్శనలు కూడా యిస్తుంటారు

వారి బృందంలో అందరికంటెచిన్నది మంజుల. ఆమెకు యిరవయి సంవత్సరాలు నిండనవి స్నిగ్ధమోహనరూపము ఆమెది. వత్తని శరీరఛాయ లతవంటి శరీరం, ఆకర్షణీయమయిన ముఖం అందమయిన కళ్ళు ఆమెఅవిరళాలంలోనే నాట్యరాణి కావటానికి దోహదం చేసినయి

రామవాచార్యకు మంజుల యెడల పరిశ్రేష్ఠమయిన అభిమానం మంజుల గురువుగారి పెంపుడుతూరు అంటూ ఉంటారు. నటరాజు, సోమేశ్వర్, వారి మాటలకు రామవాచార్య హాయిగా నవ్వుతారు

తల్లిఅయినా తండ్రి అయినా గురుదేవులేనని భావించుకుంటుంది మంజుల ఆమెకు నా అని చెప్పుకోదగ్గ వారెవరూ లేకపోవడం, రామవాచార్య ఆమెపట్ల చూపుతున్న అపారమయిన అభిమానానికి కారణం

గురువుగారితో నహా మొత్తం ఏడుగురు వారి వర్తమాన బృందం, వారిదే వర్తి ఒక్కరూ, నృత్య, వాద్య, సంగీతశాస్త్రములలో నిష్ణాతులనే చెప్పాలి

ముందుగా నిర్ణయించుకున్న (పకారం (పదర్శనలకు కావలసిన వస్తుసామాగ్రి శుక్రవారం రోజున హౌరా ఎక్స్‌ప్రెస్‌లో బయలుదేరారు కలకత్తాలో రైలుమారి భోజనాన్నర (పయాణం చేసి అస్సామలోని నలిగురి చేరుకున్నారు.

అక్కడ డిపెన్సుకు చెందిన అధికారులు వారికి స్వాగతంచెప్పి (పత్యేక సైనిక శకటాలలో తీసుకు వెళ్ళారు

కొండల మీదుగా కిరాకడ్డాల మధ్యగా ఎన్నిమైళ్ళు (పయాణం చేశారో వారికి తెలియలేదు. మధ్యాహ్నం రెండుగంటల వేళకు నిర్దిష్ట (పదేశానికి చేరుకున్నారు

స్నానాదికాలు ముగించుకుని మెస్సులో భోజనంచేసి విశ్రాంతి తీసుకున్నారు బడలికతో ఒక కునుకుతీసి లేచేసరికి అయిదు గంటలయింది.

బృందంలోని వారందరికీ తేనీరు అందించబడింది (పయాణపు ఒడలికి తీరగానే (పకృతి దృశ్యాల మీద కు మళ్ళింది వారి మనసు

ఎటు చూచినా అంబరమును చుంబించే పర్వత శిఖరాగ్రములు, పచ్చని వృక్షములతో నిండిన లోతయిన లోయలు, తళ్లని మంచుతో కప్పబడిన కొండలు, దూరాన ఆకాశములో కొండల మాటున అస్తమించబోతున్న సూర్యుడు మొదలయిన దృశ్యాలను చూస్తూ వారు పులకించిపోయారు మంజులాదేవి ఆనందంతో పరవశించిపోయింది

ఆ నాటికి (పదర్శన ఏమీ లేదు. పూర్తిగా విశ్రాంతి, మర్నాడు మధ్యాహ్నం సైనికులకు విరామసమయంలో నాట్య (పదర్శన యివ్వవలసిందిగా అధికారులు కోరారు

ఆధునిక నాగరిక (పపంచానికి అక్కడి సైనికుల జీవితానికి చాలాదూరం ఎముకలుకొరికే చల్లగాని, ధారాపాతంగా కురిసే వర్షాన్ని, హిమపాతాన్నిగాని లెక్కచేయకుండ అహోరాత్రములుమాతృదేశరక్షణకయి అప్రమత్తులయి సరిహద్దులను కాపాడే వీరజవానులు అక్కడి సైనికులు దేశరక్షణేధ్యేయం

అన్నటి సైనికులలో వివిన్న సంస్కృతులు కలవారు భిన్నభాషలవారు, వివిధ మతాలవారు ఉండడం సహజం అందరినీ రంజింపచేయడమే రామవాచార్య నాట్య బృందము యొక్క లక్ష్యం

లైటింగు. స్టేజి, మిగిలిన వంటి ఆధునిక సౌకర్యములు ఏమీలేవు అక్కడ అయినా (పకృతి (పసాదించిన వెలుగులో అడుగులయిట (పదర్శనలు యివ్వటానికి తగిన ఏర్పాట్లు జరిగినయి

మధ్యాహ్నం ఒంటిగంటకు వివిధ హోదాలుగల సైనికులు. సైనికాధికారులు (పదర్శనన్నలానికి చేరారు.

అక్కడి శిబిరాలకు కెపెను నాట్యబృందాన్ని ముందుగా సైనికులకు పరిచయంచేస్తూ మాట్లాడారు రామవాచార్య హిందీలో తమ బృందం యొక్క ఆశయాలను గురించి చెప్పారు

ఆ తర్వాత (పదర్శన (పారంభమయింది. రంగురంగుల దుస్తులతో, కళాకారులు బృందగానంచేస్తూ (పార్థనగీతం పాడారు. భామాకలాపం, దశావతారాలు (పదర్శించారు భామాకలాపంలో సత్యభామగా అభినయించిన మంజులాదేవి యొక్క హావభావ (పకటనలకు సైనికులు ముగ్ధులయ్యారు

దశావతారముల (పదర్శన కూడా వారిని బాగా అలరింపజేసింది. తరువాత కొన్ని దేశభక్తి కీర్తనలు అభినయంచదుతూ నాట్యం చేశారు "జయహో, జైకిసాన్" అన్న పాటను హిందీలో పాడుతూ అభినయిస్తుంటే సైనికుల ఆవేశంతోనూ,ఆనందంతోనూ కరతాళధ్వనులు చేశారు

తరువాత పంజాబీ జానపద నృత్యములలో సుప్రసిద్ధమయిన భాంగ్రా నృత్యం చేసినప్పుడు సైనికులు ఉత్సాహంతో గంతులు వేశారు. తెలుగుజానపద గేయాలు కొన్ని పాడి అభినయించింది మంజుల ఆమె పాడిన పాటలో "మొక్కజొన్నతోటలో" అన్నపాట ఒకటి.

వీక్షకులలోని అన్ని తరగతుల వారిని సంతోష పరచటమే తమ ఆశయమని. అద్ద కృషి ఫలించినందుకు తాము (పభుత్వం వారికి, సైనికులకు కృతజ్ఞులమని రామవాచార్య అన్నారు

మొదట (పదర్శన విజయవంతంగా ముగిసింది ఒక్కొక్కరే వచ్చి బృందంలోని కళాకారులను అభినందించారు వారందరికీ హృదయపూర్వకంగా నమస్కరించారు రామవాచార్య

వీక్షకులు ఒక్కొక్కరే వెళ్ళిపోతున్నారు ఒక సైనికుడు నాట్యబృందం దగ్గరగా నుంచున్నాడు బహుశ తమని వలకరించి అభినందించడానికి మోహమోటపడుతున్నారేమో ననుకున్నారు. రామవాచార్య.

"నమస్కారమండీ! నా పేరు విజయకుమార్... తెలుగు వాడిని." అన్నాడా సైనికోద్యోగి రామవాచార్యదగ్గరగా వచ్చి

"ఆశీర్వాదం నాయనా! నువ్వుతెలుగు వాడివయినందుకు నాకు చాలా సంతోషంగా ఉంది," అన్నారు రామవాచార్య

"మీరు (పదర్శించిన నృత్యములు నన్ను కదలించి వేసినయి యింటువంటి అద్భుతమయిన (పదర్శనలు నే నయింతకు ముందు ఎప్పుడూ చూడలేదు" అన్నాడు విజయకుమార్ కనుకొలకులో చిమ్మిన ఆనంద బాష్పాలను తుడుచుకుంటూ.

మంజులతోపాటు మిగిలిన వారు కూడా ఆసక్తిగా చూశారు అతన్ని,

అయిదు అడుగుల పది అంగుళాల ఎత్తు, విశాలమైనభాతి, ఎర్రని శరీరఛాయ బలిష్ఠమయిన దేహము, విడల్పయిన నుదురు-సైనిక దుస్తులలో విజయకుమార్ గంభీరంగా. నిండుగాఉన్నాడు వయస్సు ఇరవయ్యేడు సంవత్సరాలుంటాయి

"...ముఖ్యంగా మీరు పెట్టుకున్న ఆదర్శం నాకు నచ్చింది కేవలం సైనికుల ఉల్లాసం కోసమే, శ్రమకు ఓర్చి యింత దూరం వచ్చారంటే మీ కార్యదీక్షకు అందుడుగు నేనెంతో గర్విస్తున్నాను," అన్నాడు విజయ్.

"సైనికుల్లో కూడా యింతటి హృదయస్పందనం గల వారుంటారా!" అనిఆశ్చర్యపోయింది మంజులాదేవి.

"నీ అభిమానానికి సంతోషం నాయనా మీవంటి వీర జవానులకు ఆనందోత్సాహాలను కలిగించగలిగామంటే మేమునిజంగా ధన్యులమయినట్లే భావిస్తున్నాను కళా భారతికి యింత కంటె కావలసిందేముంది బాబూ!" అన్నారు నాట్యాచార్యులు. విన్నవాడయినా తమ ఉద్యోగాలను నృత్యకళను మెచ్చుకున్నందుకు ఉప్పొంగిపోతూ

అన్నీ సర్దుకుని బసకు వెళ్ళిపోయే తొందరలో ఉన్నారు. బృందంలోని మిగతావారు

"నాకు కూడా డ్యూటీ ఉన్నది. వెళతానండీ!...సాయంత్రం మళ్ళీ కలుస్తాను" అన్నాడు విజయకుమార్

"అలాగే నాయనా! తప్పకుండాకలుసుకుందాం" అన్నారు రామవాచార్య.

విజయ వెళ్ళిపోయాడు మధ్య మధ్య వెనక్కి తిరిగి చూస్తూ.

"కుర్రవాడు మణిపూస! కళా హృదయం కలవాడు," అని మురిసి పోయాడు రామవాచార్య

"మనబృందంలో చేర్చుకుని నాట్యం నేర్పిద్దామా ఏమిటి!" అన్నది. కమలాబాయి సరదాగా.

"నేను నేర్పుతానతనికి బాంగ్రా దాన్ను... ఉషారుగాఉంటుంది" అన్నాడు సోమేశ్వర్

"ఏం! భామాకలాపానికి పనికిరాడనా మీ ఉద్దేశ్యం" అన్నాడు నటరాజు చమత్కారంగా

మంజుల ఆలవోకగా చిరునవ్వు నవ్వింది.

"సాయంత్రం మళ్ళీవస్తానన్నాడుగా... అప్పుడు నిలదీసి అడిగితే సరి భామాకలాపం యిష్టమో రాకపోతే యిష్టమో!" కుమార్ అన్నాడు మృదంగం మీద ముక్తాయింపు యిస్తూ.

"బాలు బాలు ఇక వదంతి, అందరూ వెళ్ళిపోయారు యిక మనమే మిగిలామిక్కడ!" అని తొందర చేశాడు రమణ

అందరూ బసకు వెళ్ళి విశ్రమించారు

సాయంత్రమయింది నూర్యాస్తమయమయింది సంజకెంజాయలు నలుదిశలా కమ్ముకుంటున్నాయి తూర్పు దిశగా ఆకాశంలో చంద్రోదయ మవుతున్నది

కాని వచ్చి వస్తానన్న విజయ్‌కుమార్ రాలేదు

మంజుల మనసు అధోముఖంగా ఉన్నది గురువుగారు లోపల పడుకున్నారు మిగిలినవారు ఆరుబయట కూచుని పిచ్చాపాటి మాట్లాడుకుంటున్నారు వారి మాటలను వింటూ దూరంగా బూరుగచెట్టుకింద తాయిమీద కూచున్నది

ఆమె మనస్థితినిబట్టే మిగతావాళ్ళు నడుచుకుంటూ ఉంటారు. తమతో కలిసి ఎప్పుడోగాని మాటలోకిదిగదు. ఆమె (పకృతే అంత ఒంటరితనం ఆమెకు యిష్టం

అయినా ఆ ఒంటరితనాన్ని ఆమె సహించలేదు! ఎవరో ఒకరు తనతో మాట్లాడాలి తనని ఓదార్చాలి అనునయించాలి. ధైర్యం చెప్పాలి కాని...అది అనుభవం!! తను దిక్కులేనిది ఆదరణ ఎవరికి అవసరంలేదు తన నృత్యం మాత్రం అందరికీ కావాలి!

భారంగా నిట్టూర్చింది మంజుల ఆకాశం నిర్మలంగా ఉంది ఆమె కూర్చున్న చెట్టుకు కొంచెం దూరాన అవతల అంతాలోయ

కూర్చున్నచోటు నుండి లేచి లోయ

(మిగతా రేపటి సంచికలో)

'హారతి'

(రంగస్థలఅలంకరణ విద్యార్థుల"వంట గదిలాఉంటుంది ఒకవైపుటేబుల్‌పై వుసకాలు అందంగా అమర్చబడి ఉంటాయ్ మరోవైపు వంట సామానులు చిందర వందరంగా పడిఉంటాయ్ టేబుల్‌కు కొద్దిదూరంలో ఓ కుర్చీ-దానిపై పేపరు పరచి పడవేసినట్లుగా విప్పిఉంటుంది తెర ఎత్తగానే వేణు ఏదో ఉత్తరం చదువుకొంటుంటాడు)

వేణు (ఉత్తరం అనందంతో చదువుతూ "జానమ్మా! నాకు తెలుసు! నాకు తెలుసు! నువ్విలాగేబొరాసావు!

నీ మనస్సు నవనీతం!

విశ్వం: (మధ్యలో (ఎవేశించి)ఏమిటా నవనీతం అంటున్నావు? ఎవరా నవనీతం? ఏమాకథ.

వేణు (శూన్యంలోకిచూస్తూ-గర్వంగా) నా చెల్లిరా! నా చెల్లి! దీని మనస్సు నవనీతం! దాని బాధలు ఎంత పిల్లాపెనవో...దాని ఆశయాలు ఎంత పవిత్రమైనవో...దాని గుండెలో జాలి కరుణ ఎన్నెన్ని పొళ్ళలో ఉన్నవో నీకెం తెలుసు!

విశ్వం: (ఆశ్చర్యంగా) ఔను నాకేం తెలుసు!

వేణు: (విశ్వం మాటను వినివినిపించుకోకుండా) "ఔను అది నా చెల్లి! అందుకే దానికంత విశాలహృదయం... (ఏదోఅనబోతుంటాడు)

విశ్వం: (స్వగతంగా) చెల్లి! విశాల హృదయం! (కొంచెం కోపంతో, (పకాశంగా) ఏమిట్రా ఈ బాధ! ఏదైనా నాటకంలోని డైలాగులా! నాటకం పేరేమి? రచయిత ఎవరు.

వేణు: (గంభీరంగా మారిపోయి) నాటకం కాదు విశ్వం! నాటకం కాదు నాకు నిజంగా చెల్లి ఉంది

విశ్వం (కాస్సేపు నిశ్శబ్దుడై) ఏమిటి! నీకూ ఓ చెలెలుందా! (తన్మయిలి, బాధగా మరిదానికు జన్మాళ్ళనుంచి ఒక్క మగాడైనా చెప్పలేదేం వేణూ! నాతో చెబితే (పమాదమనుకున్నావా!

వేణు: (బాధగా) చెప్పలేదు విశ్వం! చెప్పలేదు కానీ ఇప్పుడుచెప్పాలనిపిస్తుంది (చేతిలోని ఉత్తరం ముడిచిప్యాంటుజేబులో పెడతాడు.) దాని పంచితవాన్ని నేనొక్కన్నే భరించలేనేమో నన్నిస్తుంది విశ్వం

విశ్వం: (దీర్ఘంగా నిటూరుస్తూ) చెప్పు వేణూ! చెప్పు! ఆ అదృష్టవంతురాల్ని

సాంఘిక నాటిక

దేవుని గుండె

యస్. రాంబాబు

గూర్చి నన్ను కూడా తెలుసుకో నిన్ను (అతన్ని సమీపించి) ఇంతకీ నీ చెలి పేరేంటి? ఎలా ఉంటుంది? చదువుతుందా? ఎక్కడుంటుంది? మీ ఊరేనా? చెప్పరా చెప్పు

వేణు: (మళ్ళీ శూన్యంలోకి చూస్తూ) విశాలమైన తన కండను విచిత్రంగా (తిప్పుతూ-లేడి పిల్లలా గంతులేస్తూ-తన మధుర స్వరంతో కమ్మని గీతాలను ఆలపిస్తూ నేడు అది మా యింట్లోనే కళకళలాడుతుంది విశ్వం! దాని నవ్వులే మా యింటికి తోరణాల అతుకు దాని మాటలే మా ఇంటిలోని పూదోటలు

విశ్వం: (కంఠంతో జేనుకొని వింటుంటాడు)

వేణు: (శూన్యంలోకి చూస్తూనే) "అది నవ్వితే నాలో ఎక్కడో గుండెల అడుగున గూడుకట్టుకున్న అనురాగం మంచు ముద్దలా కరిగి-కరిగి నాలో ఇది అని చెప్పలేని ఒక అనుభూతిని (పసాదిస్తుంటుంది విశ్వం! అది "అన్నయ్యా"అంటూ ఆప్యాయంగా పిలుస్తుంటే—జన్మ జన్మాల మమతలన్నీ భగవంతుడు నాకీ జన్మలోనే (పసాదించేదేమో నన్నిస్తుంటుంది విశ్వం! (చిన్నగా ఆశీర్వదిస్తున్నట్లుగా) అది మా చెల్లెకాదు మా ఇంటికి దేవత...దేవత!!

విశ్వం: (ముగుదెబోయి నోరు తెలుకొని వింటుంటాడు)

వేణు: దీని బాధ్యత (బహ్మబాధ్యత విశ్వం! అందుకే దాన్ని అరగదిదేశాన్నగారు ఏ పనీ చేయరు. ఇంతెందుకు? పరీక్షల తర్వాత అది నాకంద నోమారు పరీక్షించి "నీకు క్లాసు తప్పకుండావస్తుంది అన్నయ్యా" అంది చూడాలా అది అపట్లుగానే నాకు క్లాసు వచ్చింది

విశ్వం: (ఆనందంగా) ఔను అది ఆమె దీవన బలమే కావచ్చు! లేకపోతే నీకంటె బాగాచదివే మనోరంజన్‌కు కాస్త రాకపోవటమేమిటి!

వేణు: నిజం చెప్పావు! కాని అ మాట ఆమెతో అంటే అదిఒప్పుకోలేదు. "నువ్వు తప్పనిసరి చదివావు క్లాసు తచ్చుకున్నావు! ఇందులో నా గొప్పతనమేమిటి! అన్నయ్యా" అంటూనవ్వింది

విశ్వం: ఆ మాటను నువ్వు ఒప్పుకున్నావా?

వేణు: అందుకే "సరే నీ మాటే ఒప్పుకుంటాను మరిరాకు బహుమతి ఏమిస్తావు అన్నయ్య" అంటూ గోముగా అడిగింది. నువ్వు చెప్పు విశ్వం! దానికే బహుమతి యివ్వాలంటావా?

విశ్వం: (ఆలోచిస్తుంటాడు)

వేణు: ఒక బంగారు పెన్ను నివ్వమంటావా? ఏనుగుదంతంతో చేసిన అందమైన పతుల జంట నివ్వమంటావా? లేక తనువిందు చేసే (పకృతి సాన్నిధ్యంలో కరుణ రసాన్వంతా కండలో చిలికినూ ఒడిలో వీణను పెట్టుకొని నన్నగామీటుతూ మరొక చేతితో అభయమిచ్చే సరస్వతీదేవి విగ్రహాన్ని ఆమెకు యివ్వమంటావా? లేక పద్మ పుష్పంలో పుటి దేదీప్యమానంగా వెలిగిపోతూ తన రెండు చేతులతో ధనాన్ని గుప్పిస్తున్న ధనలక్ష్మి విగ్రహాన్ని ఆమె కివ్వమంటావా? చెప్పు వేణూ! చెప్పు (తుణాన్ని తట్టుతూ)ఆమెకు ఏది యివ్వాలంటావ్?

విశ్వం: (ఆలోచిస్తూ మాట్లాడాడు

వేణు: (మళ్ళీ శూన్యంలోని చూస్తూ) నాకు తెలుసు విశ్వం! నాకు తెలుసు. నువ్వుకూడా చెప్పలేవని! అందుకే ఇక ఆలోచనలతో గడపకుండా ఆ విషయం అమెనే అడిగాను. "నీకే బహుమతి ఇవ్వాలో ఈ అన్నయ్య తెలుసుకోలేక పోతున్నాడమ్మా! నీ బహుమతి నువ్వే చెప్పాలమ్మా" అంటూ రాసాను

విశ్వం: (ఆతృతంగా) రాసావా! ఆమె ఏమంది?

వేణు: ఏమంటుంది! జాతిత్తరమంతా దిదివి ఎంతో ఆనందించిందట! ఎందుకో తెలుసా విశ్వం!

విశ్వం: ఎందుకూ?

వేణు: అందులో నీ చెల్లి గూర్చి కూడా రాసాను విశ్వం! "నాకంటె బాలా గొప్పవాడమ్మా విశ్వం! వాడు అక్కడున్నా కూడాఈళ్ళవాడికెలెనుబాధలనుఊహించుకొని బాధపడుతుంటాడు" అని రాసాడు

విశ్వం: విచారంగా! అందులో నా గూర్చి ఎందుకు రాసావు వేణూ! నేను నీ కంటే గొప్పవాణ్ణి కాదు వేణూ! అనమరుణి...దురదృష్టవంతుణ్ణి...

వేణు: (చిరాకుగా) అవు నీ గోల! ముందు నాచెల్లి ఏం రాసిందో అడగరా అడుగు! (శూన్యంలోకి చూస్తూ) "అన్నయ్యా! అంతటి మంచివాడికి చెల్లిగావుటిన ఆ అదృష్టవంతురాల్ని చూడాలనిస్తుంది దయచేసి అతని దగర ఆమె ఫోటోకంటే పంపమను అన్నయ్యా" అంటూరాసింది

విశ్వం: వేణూ! (కోపంగా అడుస్తాడు)

వేణు: ఆశ్చర్యపడుతున్నావా విశ్వం! అవును; నీకు పిచ్చి లంగానే ఉండవచ్చు! కాని అది చిత్రమైన కోరిక కాదు విశ్వం! (గర్వంగా) అది నాచెల్లె మంచితనానికి ...మానవత్వానికి ఓ మచ్చుతునక...

విశ్వం: (కోపంగా) పిల్లేదు. పిల్లేదు వేణూ నాచెలె ఫోటో ఎవరికీ పంపటానికి పిల్లేదు!

వేణు: ఎందుకూ ఆవేశపడుతావు విశ్వం! అది కోరిక కోరిక నోరుతెరచి అడిగింది విశ్వం! దాని కోరికను కాలదన్ని నన్ను చిత్రహింస చేయకు. (కోపంగా) ఇంతకీ నీచెలె ఫోటో ఎంపితే ఆమె అరిగిపోతుందా? లేక కరిగిపోతుందా? (అంతలో బాధగా) లేక మా కాలుష్టత లేదా విశ్వం!

విశ్వం: (బాధగా) వేణూ... అప్పు నీ కోరికి!

వేణు: ఎందుకేడుస్తావు విశ్వం! నేనేమైనా అనకూడనిమాట అన్నానా! చెప్పు విశ్వం! నీ పాట స్నేహితుడు నీకేమైనా బాధను కల్గించాడా!

విశ్వం: (ఆవేశంతో) స్టుపిడ్! వేణూ! నా పాటం అడిగినా ఇస్తాను కానీ నా చెల్లెళ్లోటోను మాత్రంయివ్వలేను...నన్ను క్షమించు.

వేణు: (కాదగా) విశ్వం! ఎందుకు నన్నిలా నిలువునా చీలుస్తున్నావు! నేనేం తప్పు కోరాను! (శూన్యంలోకి చూస్తూ) "చెల్లెమ్మా! ఎంతటి విచిత్రమైన కోరిక కోరావమ్మా! నీ దివ్య కోర్కెను తీర్చలేని ఈ అన్నయ్య (బతుకు నేటితోవ్యర్థమయిందమ్మా! వ్యర్థమయింది

విశ్వం: (దగ్గరకువచ్చి భుజంమీద చెయ్యివేస్తూ) వేణూ! నువ్విలా బాధపడితే నేను సహించలేను. కానీ... (మౌనం దేత్రివేళలో ఉంచుకొని రోదిస్తాడు)

వేణు: కానీ...ఏమిటి చెప్పు విశ్వం! చెప్పు ఒక జాగితకోసం ఒక (పతిరూపంకోసం నన్ను నాచెలెను బాధపెడతావా! నీ చెల్లి పోటో అంత విలువైనదా! కోపంగా) విశ్వం నేను తలుచుకొంటే నీ చెలెలాంటి ఫోటోలను లక్షకొంటానురా! కొంటాను! కానీ...

విశ్వం: (బాధను దిగమింగుతూ) ఆవేశపడకు! వేణూ! ఆవేశపడకు! అసలు సంగతి విను! నాచెలెఫోటోఒక్కటేకూడా నా దగ్గిరలేదు

వేణు: కఠినంగా మౌనగించకు విశ్వం! నిజాన్ని చెప్పి నాకు బాధనైనా కలిగించు కానీ అబద్ధంచెప్పి నన్ను మౌనంచేయకు.

విశ్వం: (దుఃఖంతో) అసలు నువ్వయినా చెబుతావా వేణూ! నీకు చెబుతాను (కంఠం తడుచుకొని గంభీరంగా మారిపోయి) "నిజంగా నాచెలెఫోటో నాదగ్గర ఒక్కటి కూడాలేదు. ఎందుకంటే ఆమెకు తలోకం ఈ సమాజం అక్కర్లేదు అమె ఈ చేలగుకు దూరంగా ఆ చీకటికి (దూరంపెళ్ళుయాపుతూ) దగ్గరగా (బతుకుతుంది.

వేణు: (ఆర్తంతాదు అంటే

విశ్వం: (బోరున ఏడుస్తూ) అమె ... గ్రుడ్డిది!!

వేణు: (నిర్వికారంగా) గుడ్డిదా,

(కొంతసేపు గంభీరమైన నిశ్శబ్దం ఏర్పడుతుంది. ఆ నిశ్శబ్దంలో విశ్వం ఏడుపూ కుర్చీలో కూర్చుంటాడు వేణు నిశ్చేష్టుడై నిలబడతాడు)

వేణు (తన్మయిలి:నిశ్శబ్దాన్నిచీలిస్తూ) హు...హు...హు...(పకటనల నవ్వుతాడు) (విశ్వం దగ్గరకువచ్చి) మెడియర్ విశ్వం! మెడియర్ స్వీట్ ఇన్నోసెంట్:రియలీ అ ఆమ్ ఎ లక్కీ చెలో! (విరగబడి నవ్వుతాడు)

విశ్వం: (కోపంగా తలఎత్తి) పిచ్చి లేదింద!

వేణు: నో లేదురా నాకేం పిచ్చిలేదు కానీ...కానీ నీకే పిచ్చిపట్టింది

విశ్వం: (మాట్లాడదు)మళ్ళీ తలవంచుకొంటాడు

వేణు: (చూపుడువేలును చూపినూ) విశ్వం! నువ్వు పిచ్చివాడివి కావని నీవు విజ్ఞానివని ఎలా అనుకోను చెప్పు! నీచెలి (గుడ్డిదైనంత మాత్రాన ఆ మెకు తన (పపంచం అక్కర్లేదని ఆమెకు ఈ వెలుగు అక్కరలేదని భావించే నీవు ఒమనిషివా! ఆమెకూ మనస్సుంటుందని ఆమెకూ కోరికలుంటాయని నీవు తెలుసుకోలేదా?

విశ్వం: (లేచి తెలుసుకున్నాను వేణు నా చెల్లితలో మల్లెహుబుండాలని నా చెల్లి జీవితంలో వసంతాలు వూయాలని నా చెల్లి ఎన్నెన్నో కలలుగన్నాను నీ చెల్లలా నా చెల్లి జీవితం సాగిపోవాలని అలవటిలా దాను. కానీ ఆ దేవుడే దానికన్యాయం చేసాడు దీన్ని (గుడిదానిలా వృద్ధిపరిచి నన్ను మరబొమ్మలా చేసాడు.

వేణు (వికృతంగానవ్వి) హుం! దేవుడు! నీకు తెలగాక ఆదేవుణ్ణి తిడ్తున్నావ్. నీవు చేయాల్సిన (పయత్నాలన్నీ చేసావు

విశ్వం: ఆ:

వేణు: ఆమెకు పెండ్లి (పయత్నాలు చేసావూ,

విశ్వం: పెండ్లి (విషాదంగా నవ్వుతాడు) (గుడ్డిదాన్ని ఎవరు చేసుకొంటారు వేణు!

వేణు (కోపంతో) అదే వద్దంటున్నాను. ఆమె (గుడ్డిదైనంత మాత్రాన ఆమె యువతి కాదా, ఆమెకు (పేమించే మనసులేదా,

విశ్వం: వేణు! నీకు అర్థంకాదు. అనుక్షణం తక్కువ ఈ లోకం అంతకూరం ఆలోచించదు

వేణు: ఎందుకాలోచించదూ! జీవుడు

(మిగతా రేపటిలో)

సాంబశివానందలహరి

పోతుకూచి సాంబశివరావు

ఆలయమందు కాంతులను, ఆలయమందలి విగ్రహంబులో
నీలి మరాగముల్, మనసు నిశ్చల భావసమూహ జీవనం
శీలతలందు, సాగరము నిదమెనర్చు తరంగ రంగముల్,
పాలమునందు, కన్పడును పావన నిర్మల తన్యశోభతన్

* * *

ఆమెను చూచినన్ పటియు ఆమెలో అందముమూచి చేరినన్,
కామము కల్గినన్, కరము గాలము తప్పినిపాద రీతియే
నీమల చుట్టినన్, సిగను చిన్నని పన్నని పూలజాసవల్
ఏమరు చేసినన్, నిజము ఏమియుగాన్పు మనోజ్ఞ భావముల్

* * *

కాతలు చెప్పివారు మన కాతుక తీరుపుకూయునంచు. యీ
సేతులమాని మూతులకు చేతులు కట్టనిచేసి, ఎచెలో
కాతముకట్టి మన్గదలు సాక్షుచు బొమ్మనలేద అయ్యయో,
కాతమువలె అందరికీ కూతలు మామదులోన చూడరీ.

* * *

ఆయన రాజకీయకుడు ఆయన చిందులాడు, ఏ
కాయనపమైన యిద్దరును హాయిగతీరుగ అరగించరీ!
ఆయన దస్సిబొవ మరి ఆయన బొమ్మవాడి చూడరే
కాయని యిద్దరున్ పహిని అచ్చుతెనుంగుల మచ్చుతున్కలే

* * *

పల్కినదాని మానినిని, పల్కుకవచ్చెడి లోక బంధువున్
కాల్కినబాదిశాన్కవిని. కాలము నీతులనర్థు వారినిన్
బాల్చగయ్య కరయిన, వంగని బాలని పెద బాలమున్
కూల్చగలేని శత్రువును కోరకు, దూరకు పోకుమాదరిన్.

* * *

దబ్బుకు లోటులేదిల, డాబులకంతములేదు, చూడగా
గబ్బిలజాతి మానవులు గంపెడు, నీకి నిజాయతీలనే
దుబ్బులగడ్డిలో వినరుహార, (పవంచకరాలు ఎన్నో, ఏ
నబ్బుఇవాడినా, కలము సాపగు మార్గములేదు నమ్ముడీ!

* * *

గారముచేయదే శిశువు కారముకోరని అంధుడేడీ! శృం
గారములేని కావ్యములు గాంచగలేము రసాల సాలమున్,
కారము మోయుగాడిదల కాపలునేర్చగ బలేమేలు! ఏ
కారవలంబు జీవితము బాటము నిత్యమవంగ చెప్పినో

* * *

ఆమెట నాదు పేయసి వరాలను పేరిటపిల్చుచుందురా
కామట నన్ను పీడదలు, పొటలు పాడుచు పీఠిలోన నా
సేవముగోరి గెంతుచవట, సిగ్గునులేదట ఇన్ని లక్షణా
ల్కొమలి ఎక్కడంటం! నిజమామెయెనాయది ఎందలేడ్చినన్,

* * *

ఆయన మంచివాడు, మరియాదలుచేయును, నవ్వు పువ్వుతో
తీయగ పల్కుచుంచు నరిదయుగు నెంచును కంటి దుఃఖమున్,
ఏయవిలోగినా వెనుకవేయక, దానముచేయు. కాని ఆ
సాయమ మాయమౌ నెదురు సారనన్నేతిని చూడకున్నచో,

* * *

అతడు చక్కగా కవితలల్లగలండు, విలాన గీతలో
సీతనుపీయు, నృత్యములచిందును తాండవరూపు రాగనం
గీతములోనలోకముకు గెల్చును. మంచి కళావిమాని, ఆ
ఉతను మార్చువల్చే దిగదీత దిగంబరసామి అయ్యెనే

* * *

రాతిరి వేళలందు సమరాంగణ జీవనమందు. నీటిలో
ఉతల మధ్యమందు, నుతులేత దళాలవిశానమందు, కో
పాతప తీవ్రవేదిమిని, కావనమీకృతసాధనందు. జా
మాతతవంబునందు, పరమాశయతాగత సంచరించుడీ,

* * *

జానను నాని, చీరతనువంతనుచుటి, శరీరనొవ్వవం
జాననహానమున్ మెరియ, జాన నుబంబుదలంచి వచ్చి, నం
జానముకోరి, దేహమున జాహముపోకడలెన్నో చూపినీ
మానసమున్ హరింపతరమామగరాయుడు! దూరముందగా.

* * *

కొలనినికాలమందు కవిరాజులు కొల్లలు, పూర్వమందు జా
రాజులు లెక్కలేరు. నటరాజులవేషులు తైదుపోయు త
(టాజులు వేలుసోని! యిక జాజులు దుల్పుక సెంటు పొడరుల్
గాజులు మోజులన్ నటపుకాంతలబోలేడు కావు మీశ్వరా,

కథానిక

కథారుతి

మణిపూస

సాంబశివానందలహరి

● పాప చర్మానికి పోషణ నిచ్చే ఒక క్రొత్త చర్మ తైలం—చర్మాన్ని ఆరోగ్యంతో (పకాశింప జేస్తుంది ● చర్మంలోకి లోతుగా ఇంకిపోతుంది ● చర్మ ఆరోగ్యాన్ని కాపాడుతుంది ● మనోహరమైన పరిమళం ● పసిపాపలకు, పిల్లలకు ఉభయులకూ ఉపయోగకరమైనది.

కాల్పులా!
వెంటనే, వేయండి
బర్నాల్
చల్లని, చమ్మని మందు

చల్లని చమ్మని బర్నాల్ కాల్పులు, కోతలు, పగుళ్ళు, పుండ్లపుండు మరియు గాయాలను సర్వ (పయోజనకారియైన మంచి బర్నాల్ వలు పెట్టడం. అది వల్లగా, తమ్మగా ఉంటుంది...తక్షణ శాంతిని నరిశేయటంలో (పత్యేకతో దోడ

మణిహార

(శివ పేజీ తరువాయి)

అంచు నెమ్మెల్లగా నడక సాగించింది "అహుతమయిన లోయలాగే ఉన్నది తన జీవితం" గాలికి రాలిన చెట్ట ఆకులు ఆమె పాదాలకింద గల గల మంటున్నాయి వరాకుగా నడుస్తున్న మంజుల పాతాళగా ఆగిపోయింది

దూరాన ఒక గళం నన్నగా పాడుతున్న శ్లోకం వినవడుతున్నది

ఆంగికభువనం యస్య
భాషికం సర్వ వాఙ్మయం
ఆహార్యం చంద్ర తారాది
తన్నమస్సాత్వికం శివం.

ఎత్తి తియని కంఠం మంజుల అడుగులు ముందుకే సాగినయి

మళ్ళీ అలవిన్నున్నది మధుర మయిన కంఠం.

"ఈ నల్లనిరాలలో ఏ గుండెలుదాగినో ఈ బందలమాటున..."

ఆ తర్వాత మాటలు మంజులకు వినిపించలేదు రాగాలాపన తప్ప విషాదం సూచిస్తున్నదని పాటవరుస

ఎవరో గుండెలు కరగిపోయేలా ఆలాపిస్తున్నారు ఈ నిర్జన ప్రదేశంలో, అయ ప్రాంతంలో ఆమెను ముందుకు లాగుకు పోతున్నదా కంఠం

"ఎవరక్కడ!" అన్నగర్జనకు ఉలిక్కి పడింది మంజుల.

"మాట్లాడరేం! ఎవరంటే" అని ఒక ఆకారం ఎత్తయిన బంటరాయిమీద నుంచ కిందకు దూకి మంజుల దోవకు అడ్డుగా నిలిచింది

"నేను...నేను ... నాట్క ... నర" మంజుల భయంతో బిగుసుకుపోయింది

"ఓ! మీరా...భయపడకండి నేను విజయకుమార్‌ను...యిక్కడ సైన్యంలో ఆఫీసరు హోదాలో ఉన్నాను...రేడియోలో ఒంటరిగా యిలా వచ్చారేం! మీకు భయం లేదా!"

"అయితే వెళ్ళిపోతున్నాను" అని తత్రుణ వెనక్కు తిరిగి నడకసాగించింది మంజుల

"మీకు కష్టం కలిగిస్తే క్షమించండి"

ఆమె ముందు. వెనుక విజయ్ వడుస్తున్నారు

"ఒకరిని క్షమించేటంత అర్హత నాకు లేదు."

"మిమ్మల్ని మీరే కించపరుచుకోవటం న్యాయం కాదు"

"నన్నే మీరు క్షమించండి.. మీ ఏకాంతానికి భంగం కలిగించినందుకు, మీ గానానికి అంతరాయంకలిగించినందుకు."

"అయితే నా పాట మీరు విన్నా రన్న మాట!"

"ఏం వినకూడదా?"

"అబ్బే అలాంటిదేమీ లేదు"

"మీకు నాట్యశాస్త్రం కూడా తెలుసు నట్లే ఉంది"

"ఏదో మిడిమిడి జ్ఞానం...మీ వంటి కళాకారుల పరిచయంవల్ల అబ్బిన సుగుణం."

"మీది చాలా గొప్ప మనస్సు"

"ముఖస్తుతి అంత మంచిది కాదు."

"మీ భార్య అదృష్టవంతురాలు"

"నా వివరాలేమీ తెలియవు మీకు"

మంజుల ఆగి వెనక్కు తిరిగింది విజయ్ ఆమె వక్షగా వచ్చాడు

"అంటే! మీరు అవివాహితులా!"

"అలాగే అనుకోండి!"

కొంతసేపు యిరువురూ మౌనంగా నడిచారు.

"మీలో ఏదో చెప్పరాని ఆకర్షణ ఉన్నది మంజుల దేవిగారూ! నిర్మొహమాటంగా మాట్లాడినందుకు క్షమించండి" అన్నాడు విజయ్

మంజుల మనసు గాలిలో తేలిపోతున్నట్లుగా ఉన్నది

"అంటే ఏమిటో!" అన్నది కొంటెగా

"మీ జీవితంలో ఎవరినయినా ప్రేమించారా?"

"లేకేం! మా గురువుగారిని ప్రాణప్రదంగా ప్రేమించాను."

"మీ రింత పెంకి వారనుకోలేదు నేను"

మంజుల హాయిగా నవ్వింది గుండెలలో నుంచి ఎంతో బరువు తీసివేసినటనిపించింది ఆమెకు ఏరాయి మగవాడితో ఒంటరిగా మాట్లాడుతున్నానన్న భావనే ఆమెకు కలగలేదు. ఒక ఆత్మీయునితో మాటాడుతున్నట్లుగా ఉన్నది

అలా నడుస్తూ వారి బంగాలాపట్టేరు

"రేపు వెళ్ళిపోతారంటే నా కెంతో బాధగా ఉన్నది ఆత్మీయుడు దూరం అవుతున్నట్టుగా ఉన్నది." అన్నాడు విజయ్

"మా బృందపు యిక్కడే ఉండిపోయేటట్లు చేయండి పీలుంటే!"

పీలుంటే యిక్కడే ఉండిపోతాను సరే మాట!"

"సారు, అక్కా!" నడు యింత చిన్న పిల్లలా మాట్లాడతానని కోలేదు మంజుల

ఎవరు పీ జీవితంలోనే ప్రేమ అంటే యిదేనేమో కలిగాను విజయ్ జీవితంలో నే నెవరో ఒకళ్ళ చొక్కాం ఎదుగం యిప్పుడు కప్పుడు ఏంతో ఆత్మీయులుగా మాట్లాడుకుంటున్నాము.." విజయ్‌కుమార్ నిట్టూర్చి పిడబాడు.. "ఉత్తరాలు రాయి ఉండండి కలవడిద వచ్చినప్పుడు మీ తోడు తప్పకుండా పిచ్చి మిమ్మల్ని కలుసుకుంటాను" అన్నాడు సిస పిలానమ ఉన్న కార్డు అనుకు యిచ్చి

"నిప్పుకుడు... నా అడిసు కూడా రాసుకోండి" అని అడిగిన అడిసు తన డైరీలో రాసుకున్నాడు వెన్నెల వెలుతురులో

విజయ్‌కుమార్ గుడ్‌నైట్ చెప్పి వెళ్ళిపోయాడు మంజుల అలాగే నిలుచుండిపోయింది "నమ్మం సాప్తపదీనం" అనుకుంటూ

పదిహేను రోజులపాటు వివిధ కేంద్రాలలో నాట్యప్రదర్శనలు యిచ్చారు ప్రతిచోట ప్రశంసా వరంపరలు కురిపించారు సెనికులు, అధికారులూ కాని మంజుల మనసు మొదటి ప్రదర్శనలోనే పోగొట్టుకున్నది

రామబాబార్య తన బృందంతో తిరిగి స్వస్థానం చేరుకున్నారు ఎనలేని సంతృప్తితో మంజులలో కలిగిన మార్పును అయన గ్రహించలేక పోయారు

విజయ్‌కుమార్ నుండి మొదటిసారి ఉత్తరం వచ్చినప్పుడు మంజుల మహదానందం పొందింది వెంటనే జవాబు రాసేసింది యిలా ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతూనే ఉన్నాయి వారిద్దరికి.

తమకు తెలిసినంత వరకూ మంజుల ఉత్తరాలు రాయదగిన అవులు ఎవరూ లేరు యింతకు ముందెన్నడూ యింత శ్రద్ధగా ఉత్తరాలు రాయటం, అందుకోవటం గురువుగారుగాని మిగతావారుగాని చూడలేదు కుమార్ నిజమే వని పాగిం బారు అతనికి మొదటి నుంచీ మంజుల మీద మోజున్నది. కాని ఎదటపడి ఆమెకు తెలియజెప్పే ధైర్యం లేదు అతనికి

ఎట్లకేలకు నమాదారం సేకరించి గురువుగారి చెవులో ఊదేడు కుమార్ "ఎవరి విజయకుమార్ జూనియర్ కమిషన్డు ఆఫీసర్ అని చకితులయ్యారు రామబాబార్య

మంజుల వివరనలో కూడా ఆయనకు మార్పు గోచరించింది వరిద్యానం, పాలు మాలిక ఎక్కువయినాయి నర్తన శాలలోని కార్యకలాపాలలో ఆమె ఆసక్తి కనబరచటం తక్కువయింది

రామబాబార్య యింకెంత మాత్రం శబ్దం చేయదలచలేదు ఆ రోజున ఆమె శ్రద్ధగా చదువుతున్న ఉత్తరాన్ని గమనించి అనునయంగా అడిగారు "ఎక్కడి నుంచమ్మా ఉత్తరం!"

"విజయకుమార్ రాశారు...నేలవు మీద బాళ్ళ ఊరు వెళా యిక్కడ దిగుతారట! వచ్చే సోమవారమే వస్తున్నారు" అన్నది మంజుల అమిత సంతోషంగా

"ఎవరమ్మా విజయకుమార్" అాగీగా అడిగారు రామబాబార్య. ఆ ప్రశ్న తో మంజుల యీ లోకంలోకి వచ్చింది

"ఓహ్!...క్షమించండి బాబుగారూ... ఏదో మాటాడాను విజయకుమార్ జె సి ఓ గా మిలిటరీలో పనిచేస్తున్నారు మనం వేపా ప్రాంతం వర్కుచేసినప్పుడు ఆ యన పరిచయమయ్యారు...అద్భుతమయిన కళాహృదయం అతనిది మంచి గాయకుడు కూడా."

"అయితే!... అతనికి మనసిచ్చానం టావ్!

మంజుల చెక్కిళ్ళు ఎరబారినయి అవనతవదనయై నిలుచుండిపోయింది

"అర్థమయిందమ్మా!" రామబాబార్య నిట్టూర్చారు "మీ యిద్దరి జీవితాలు ఎలా కలుసాయమ్మా! అతనా సెనికుడు, నీవా నర్తకివి.."

"ఆయన కోసంనాట్యకళాధారాధనను త్యజిస్తానమీ అనజఅయితే!" అన్నదిమంజుల

విషయం చాలా దూరం పోయిందనుకున్నారు రామబాబార్య. ఇంతకాలం ఆదరించి విద్య నేర్పి పేరు ప్రతిష్ఠలు రావటానికి తోడ్పడిన గురువుకంటే ముక్కు మొగము తెలియని ఒక సామాన్య సైనికాధికారి ఈమెకు ఎక్కువయినాడు!!

వివాహం చేసుకోలేదనట్లయితే ఆమెకు తగిన వరుడు తన శిష్యులలోనే కొల్లలుగా ఉన్నారు పై పై వెరుగులకు మోసపోయి విజయ్‌కుమార్ మోజులోపడి ఆమె జీవితం నాశనం చేసుకోవటమే అవుతుంది పేరు గుడిది వివక్షణా జ్ఞానాన్ని నశింపజేస్తుంది.

తన అరవయి సంవత్సరాల జీవితం కళకేఅంకితంచేశాడు ఐహికకనుబాలకోసం తానెన్నడూ ఆశించలేదు ఆత్మనిగ్రహం ఉండేగాని కళాసేవసాధ్యంకాదు మంజుల అమాయకురాలు లోకజ్ఞానంలేదు. ఈ ఆపదనుండి కాపాడడం తన కర్తవ్యం అనుకున్నారాయన

నర్తనశాలలో మరునాడుదయమే సమావేశపరిచారు శిష్యబృందాన్ని "ఏదే ఆదివారం కొంపాయిలో మనన్యత్య ప్రదర్శనం ఏర్పాటుచేయవలసిందిగా ఆంధ్రమహానగర వారినుండి ఉత్తరం వచ్చింది యింకో విషయమేమిటంటే కిప్పుడు సర్కారుఆలోచిస్తున్న హిందీచిత్రంలో మన నృత్య ప్రదర్శనం అవకాశంఉన్నదని తెలియజేశారు. అందుచేత మనం శుక్రవారమే బయలుదేరవాలి" అని చెప్పారు రామబాబార్య

సోమవారంనాడు రాత్రోయే విజయ్‌కోసం ఆశతో ఎదురుచూస్తున్న మంజులకు ఉసాయి ఉపవార్త అశనిపాతమయింది. విజయ్‌కుమార్ మంజులను సోమవారంనాడు కలవనలోకుండా సయ్యటమే తన ప్రధాన కర్తవ్యంగా భావించారు తరువాతి నిదానంగా అమె మనసుమార్చవచ్చునని అయన ఉద్దేశం

"నేను బాంబే వెళ్ళను...ఎక్కడికీ వెళ్ళను...వెళ్ళలేను" అని పెద్దగా అరిచి పడిపోయింది మంజుల

అందరూ సంగారుగాలేని ఆమె చుట్టు గుమిగూడారు రామబాబార్య ఆమె తలను తనఒడిలో పెట్టుకున్నారు చల్లని నీరు తెప్పించి ఆమె మొహానచల్లారు ఆమె కొంచెం కదిలింది

"యిక మీరందరూ వెళ్ళండి. ఈమెకు పూర్తి విశ్రాంతి అవసరం" అన్నారు రామబాబార్య.

నర్తనశాల విశాలమయిన హాలులో గురువుగారు మంజుల మనవా అంతా వెళ్ళిపోయారు.

కొంతసేపటికి మంజుల తేరుకుని కళ్ళు విప్పిచూచింది.

"నన్ను క్షమించండి బాబుగారూ ఎన్నడూమీకు ఎదురుచెప్పనిదాన్ని ఈ రోజు మీమాటను ధిక్కరించాను." వెక్కి వెక్కి ఏడుస్తున్నది మంజుల

"ఊరు కోమ్మా! విశ్రాంతి తీసుకో. ముందు ఆరోగ్యం చూసుకోవాలమ్మా!"

"నా ఆరోగ్యం బాగానేఉన్నది బాబుగారూ!...మనసే బాగులేదు."

"అన్నీ బాగుపడతాయి బెంగపడకు తల్లీ"

"మీకు యిష్టంలేని పనిని చేయవలసినందుకు నేను చాలా బాధపడుతున్నాను కాని...మనసు నిగ్రహించుకోలేని బలహీనత నాలో ప్రవేశించింది...విజయ్‌కుమార్ చాలా గొప్పవ్యక్తి బాబుగారూ! ఆయన రాసిన ఉత్తరాలు సాధారణ ప్రేమలేఖలు కావు... మాఇద్దరినీ విడదీయకండి బాబుగారూ..." మంజుల ఏడుపూ ఆయన పాదాలమీద పడింది

"నిన్ను వెళ్ళి చేసుకుంటానన్నాగా తల్లీ!"

"ఆయన ఆప్రయత్నంమీదనే ఇప్పుడు వస్తున్నారట"

"యింతదూరం వచ్చిందాకా నాకు ఎందుకు తెలియనీయలేదమ్మా! నీ సుఖాలకు నేను అడ్డుపడతానని ఎందుకనుకున్నావు!

"ఏమిటో! మీతో చెప్పలేకపోయాను

"అనవసరంగా మనసు పాడుచేసుకోకు" అన్నారు రామబాబార్య కాంగా సర్దుతూనూ

ఈ వివమనమన్య ఎట్లా పరిష్కారం అవుతుందో అయనకు అంతుపట్టలేదు ఆమె జీవితాన్ని నరకద్దవలసిన బాధ్యత తనపైన ఉన్నది యింతకాలం ఆమె మనసును గ్రహించలేకపోయినమాటనిజమే! విజయను ఆమె వివాహంచేసుకుంటే ఆమె నేర్చుకున్న నాట్యకళఅంతా వృథా!" ఇదే అయన బాధ ఏంచెయ్యాలి! ఎట్లా పరిష్కరించాలి

నటరాజవిగ్రహం ప్రభుమానూ మనస్సులోనే ప్రార్థించారు

మధ్యాహ్నం ఆయనకు ఒకనీలంరంగు కవరు అందింది పోస్టుమేన్ అది విజయ్‌కుమార్ రామబాబార్య పేర్రాసిన ఉత్తరం అదిచదువుకున్న రామబాబార్యకు చురుకొల సమస్య ఎదురయింది

విజయ్‌కుమార్ ఉద్యోగానికి రాజీనామా యిచ్చి వస్తున్నాడు మంజులను వివాహం చేసుకుని తనజీవితాన్ని కూడా త్యజించేసేటట్టే అంకితం చేస్తాడట! గాయకుడుగానూ నాట్యశాస్త్రంలో తనకుగల కొలది పరిచయంతోనూ తమ బృందంతోపాటు నాట్యకళ ఉదాత్తభక్తి సేవచేయటానికి నంకల్పించాడట మంజుల ప్రేమకోసమే తనీ నిర్ణయానికి వచ్చినట్టరాశాడు

అనిశ్చితస్థితిలో రామబాబార్య నాట్యభంగిమలో ఎదురుగాఉన్న నటరాజ విగ్రహం వేపుచూశారు దీనంగా గిరజాశంకరుని ఛాయం ప్రపల్లమయి చిరునవ్వుతో అంగీకార సూచకంగా కనిపించిందాయనకు.

మంజులపాదాల నవ్వాడి విని వక్షకు చూచి దగ్గరగారమ్మని పిలిచి తేతిలోని ఉత్తరాని ఆమెకు అందించారు

"అదృష్టవంతురాలవు తల్లీ! క్షమాశంకరులవలె విజయ్‌కుమార్ సుపుత్రునుంగా మంగళ వదంగా జీవించండి కళామతల్లి సేవచెయ్యండి...అతనికి మన హృదయపూర్వక అంగీకారాన్ని తెలియజేద్దాం తల్లీ" అన్నారు రామబాబార్య

మంజుల ఆనందోద్వేగాలతో గురువుగారి పాదాలచెంత వాలిపోయింది

కవిపరిచయం:

"కవితిలక" తిరునగరి రామానుజస్వామి

ధరనుపాత్రాయుఁడెవ్వయొక్క శతకము మందు

ప్రాంత వరిమిత జనులకు పాఠమిడునుగాని; నత్క విజాతి శిక్షణ మొనంగు నకల కాలమ్ములందు విశ్వప్రజలకు.

కాలానమ్మిత కద్దపేయమె రసవాక్య మ్యూద్రతో నొప్పారి ధ్వన్యుత్కర్షర్థిత భావపూర్ణ రమణీయార్థశోభితమై విశ్వశ్రేయమనక్రై కవిసత్కావ్య నిర్మాణ మొనర్చవలెనని కవి కులగురువులు నుడివినారు తదనుగుణముగా కవితాజనని వారాదించుచు ధన్యులగు కవినతములలో "కవితిలక" శ్రీ తిరునగరి రామానుజస్వామి గారుత్తమస్థానమలంకరించిరి

"తిరునగరి"యను పేరుతో నఖిలాంధ్ర

మామిండ్ల రామగౌడు

నరన పాఠక లోకమునకు సుపరిచితులై విలసిల్లినారు

వీరు నల్లగొండజిల్లా భువనగిరి తాలూకాలోగల బేగముపేట గ్రామ వాసవ్యులు దాక్షారి ద్రైవ్రత కులాలకాలంగల శ్రీమాన్ తిరునగిరి మనోహరస్వామి శ్రీమతి జానకి రామాంబ యను పుణ్యదంపతులకు శ్రీ పార్థివ నామ సంవత్సర జ్యేష్ఠమాస శుక్లా పంచమి 15 జూన్ 1945 నాడుద్భవించిరి.

"నూనూగు మీసాల నూత్న యౌవనమునందే బి ఓ ఎల్; పట్టభద్రులై అలేరు జిల్లా పరివదున్నత పాఠశాలలో ప్రధానాంధ్ర భాషోపాధ్యాయులుగా నియమితులైరి 1971 నుండి రచనా వ్యాసంగాదులను వెలువరించుచు ఆంధ్రవర కృష్ణాపత్రిక ఆంధ్రజ్యోతి, విశ్వరచన, చుక్కాని, జాగృతి స్నేహమంజరి, తెలుగురాజ్యము సాధన, సైనిక సమాచార్. ఇత్యాది పత్రికలలో వివిధగ్రంథములు:-

ముదిత గ్రంథములు:- 1. శృంగార నాయికలు (పద్యకావ్యము) 2. బాలవీర (నీతిశతకము) దీనిని మంజరీ పబ్లికేషన్స్ మదిలీపత్నములవారు ప్రచురించిరి, నుమారు పదునెడు శతకములు నిరువది వ్యాసములు వివిధ పత్రికలలో వెలువడెను.

అముదిత గ్రంథావళి — 1. తిరునగరి యమీ (శతకము) 2. విరజాజి (ఖండకావ్యము) 3. శ్రీ వేంకటేశ్వర శతకము, 4. కావ్యమాల (ఖండకావ్యసంపుటి) 5, కథాగుచ్ఛము 6. కవితాతాహి మున్నగునవి గలవు

దశపదములలో మహాజ్వలకీర్తి జ్యోత్స్నలు దశదిశలు వెల్లివిరియగా నిర్విరామ కృషితో కవితా వ్యవసాయ మొనర్చుచు నుత్సాహముకలుగు వేయగాగవితో ద్రేక విహంగమసంతాకాశ వీధులలో స్వేచ్ఛావిహార మొనర్చుచున్నది

భావపూరితమైన పద్యకవితతో బాటు రసవంతమైన గేయ, వచన కవిత్వములను రచించి, నేడ కవితా పోకడలనవగాహన మొనర్చుకొని. సనాతనాధునిక కవిత్వములపై గౌరవాదరాభిమానములను ప్రదర్శించడము నమంజసముగానున్నది పూర్వాధ్రమహా కవులలో బమ్మెర పోతన మాత్యుఁడు నన్నెచోడుఁడు అధునికులలో గుఱ్ఱము జాషువా దాశరథి. బాలగంగాధర తిలక్ ప్రభృతులీతని కవిమూర్ధన్యులు

భాగ్యనగరములోఁగల ఆంధ్ర విశ్వసాహితి. నవ్యసాహితీ సమితి, మున్నగు సాహిత్య సంస్థలతో నన్నిహిత సంబంధము గలిగియున్నారు ఆ సీయ కాధ్యక్షత్వితో రచనాత్మానింగములను వెలార్చడము సంప్రదాయకవిత్వమును రీతిని పోషించి నీతిదాయకములగు రచనలను వెలువరించడము వీరి నదాశయములు ఆధునిక సాహిత్య లోకమున నముచిత స్థానము సంపాదించుకొనవలెనని అభిలాష. "కీర్తియందును రక్తి" యుండడము సజ్జనుల లక్షణము గదా! వీరి మహోజ్వల భవిష్యత్తు గలదని "కవి చక్రవరి" శ్రీ దాశరథి ప్రభృతులు తోన్యము జెప్పిరి తథాస్తు! నేటి కవితా ప్రపంచమునకదినే తెలగు మహాకవులెందరో వీరికి ప్రశంసించి తులశీస్సుల నొసఁగిరి

"కవిలేవ ప్రజాపతి. యను కీర్తికలయు వకవులకు కొన్ని అమూల్యసలహాలిచ్చిరి.

"నీవు సామాన్యుఁడవే కాని;
నీకలము హిమవన్నగమును కదలింప గలదు
నీవు తిండిలేని వాఁడవే కాని;
నీ నేలలో బంగారము పండించగలవు

అండజయానల ఆశ్లేషములలోని శ్లేషాలంకారాలు కాదు! అల్లకల్లోలములోఁబడుచున్న జాతికి జాగృతి గీతముఁపాడు నేటి నమాజములో నీవు ప్రజాకవివి! మునురుకొనుచున్న దీకటుల తొలగించుకవివి! పట్టలుఁదప్పుచున్న నవనాగరికతా లైలను, నక్రమ పథములోనికి మళ్ళించుమనియు, లోగలాలనతను వాంఛించుచున్న యువతరమునకు పుణ్యావాచనము జేయుమనియు, రాగాంధతమస్సులోనికి పయనించుచున్న నారీలోకమును రాణీరుద్రమలను జేయుమనియు, ప్రబోధమొనర్చెను.

"ఆత్మకథ" యను కవితలో

"అందనిఅమృతాలాందిముక్తి అఱులు సాచకుండ, అంబలినేయమృతమ్మని యారగించుచున్న వాఁడనేను. ఏనసంత మానవుఁడను ఏదినాకు దుస్సాధ్యము, నాస్వప్నమలన్ని పండునట. భవిత పైపుగాంచ మానసతా త్కీర్తి బట్టి పయనించెడి వాఁడనేను యని తన హృదయాంతరాళములోఁగల సదాశయ పరంపరనిందుఁబొందువఱిచిరి

దౌర్జన్యమునెదిరించుట జీర్ణకుటీరములో నవజీవన రాగసుధను నృత్యించుటనుట ప్రకృత శోభకు పరిపుష్టిచు సౌందర్యవిపాసియగుట వెలుగులనెగాదు నలని రాత్రులను సైతము తనకనువుగా మలచుకొనుట పతాకటి పదనమ్ములపై నవ్యతగాంచుటలివి వారి ఉత్తమ లక్షణములకు నిదర్శనములు

పేదవారలకన్ను దెమ్మలోని పేదనను, గురైరిగి మానవతకు పునాదివేసి దానవతకు సమాధి గట్టవలెనని వీరి ఆకాంక్ష, దేశభక్తి స్ఫురితములగు పెక్కు రచనలను వ్రాసిరి

"తిరునగరీయపి" అను శతకము. నేటి సమాజ వ్యవస్థకు దర్పణము వంటిది ఇందులోననేక విషయములపై సకితమగు నదిసమర్థిన మైనర్చి సంమునకు హితోపదేశ మొనర్చుచుకై ఆటవెలదులను నృత్యమొనరించుచేసి నరసుల నాట్లోదార్ధవతరంగ డోలికలలోనూవిరి మచ్చునకు కొన్ని తిలకింపుఁడు.

"నేటి యువతికట్టు నీటెన "బెల్లీను"
నేఁడు చీరలన్న రోఁతఁబుట్టు
నగ్న సేవభాష నవ్యత చిన్నమా,
తిరునగరిది మాట తిరుగులేదు

అద్భుతెలుఁగు వాఁడు నాంధ్రఁబనొల్లఁడు
బయట మాటలాఁడు పరులభాష
ఆంధ్రులింట"నురుదు"అధికారభాషరా...
లక్షుసబ్బురాయ లావణ్యమిగురించు
పొందుద్ధి ముఖము పరిమళించు
మనసు దిద్దు సబ్బు మనకుఁగావలెనురా!
"ఆంధ్రమున్నయంత నత్పంగుఁ

కతిఁబట్టినంత గాఁడుబోదు
అనలు ప్రతిభ గల్గుగనాదరంబరమలేల!
తిరునగరిది మాట తిరుగులేదు"

ఈశతకమునకుకవిగారుబెట్టినపరిచయమును కొలఁది మార్చొనరించి, అంత్యాను పానమును

జోడించిన సందముగానుండును గదా!

ఎటులైనను

"తిరునగరిదిమాట తేనెయూట"నే నుమా!

"వసంత సుందరి" సౌందర్యమును వరిచయచు ఓ వాసంత విలాసినీ! ప్రణయిని! యుర్వీతలంబంతటన్ నీ వైభవ మనోజ్ఞ హాసములే, నీ నృత్యాలుగానంబులే నీ బాలన్నుల మోహనాస్త్రములే నీవేదివ్య దీపమ్మువై ఈ విశ్వమ్మున వెల్గునింపెదవు దేవీ! చైత్ర నమోహినీ!

వెతలు నిండిన నరుని జీవితమునందు ఋతువులే లేకయున్నదో ఋతుకదేలః అమర సౌఖ్యమ్ములిచ్చి దన్పంగసేయు

జగతి ఋతువట్టుమేగదా! శాంతి నొసఁగు ఇంకను వసంతర్తువు సోయగమెట్టులున్న దనిన.

ఒక ప్రక్కవనము కఁబొయ్యారమొగఁ గుల్క
వెట్టు వెట్టుకఁ బచ్చపరిలిచ్చి
యొక ప్రక్క కాఁదల నొడోలగముగఁ దీర్చ
పాలాశకుసుమ సంపదలుఁ బెంచి
యొక ప్రక్క నాగ్రులాలికలందు సెదదీర
నవవల్లరులు మన్మన యొనంగి
యొక ప్రక్క ప్రజలందు నుత్సాహమును నింప

నవయుగాదులనెన్నో యవనికిచ్చి
వైశం మరవింపఁజేయు దేవతవు నీవు
నవతనరులందునింపు మానివి నీవు
నీదు మధురాగమమ్ము ఉన్నిదమో, హృదయము పేల్కొల్పు కోటి వీణియలుమీటు

కవికలమొక దర్పణము అది చూపవలసినది సమాజ ప్రతిబింబము అనుచు తన కవితలలో చిత్త ఉగతును మలచి ఈ విశాల విశ్వమందు నెల్లజాతు లొకటేయని ఎడఁదఁ బెంచుకొని ముందుకు నడుగిడుచున్నాఁడీ కవిపుంగవుఁడు గంగా నిర్జరిణీ వేగములోఁగదలిపోవుచున్న కాలాశ్వమునకు కళ్ళెము వేసి కదము త్రొక్కించుచున్నాఁడు

నమాజ కవిత్వప్రవాహానుబంధై స్నేహాకృత దినపూర్ణ మానసుండై, ప్రాపంచిక రజ్జానము నాకళించుకొని, యెదలను ప్రజ్వలింపఁజేయు మధుర కవితలను వెలార్చుచు ఉత్తమ కవియై యువపండిత వరుఁడై, సత్కావ్య నిర్మాతయై విరాజిల్లు "కవితిలక" శ్రీ తిరునగరిరామానుజస్వామి వదిలిపోవుచున్న నమాజ వ్యవస్థకు లక్ష్యముగాదు గంజిసిక్కు గతుకుచున్న గతిలేని జాతాకుల పూరింటి కాంతల కన్నీళ్ళలోని నిర్భాగ్య నిస్వనాలు కవితకు ధ్వనులు కావలె నంటున్నారు.

ఉన్నత కవితాదర్శములు గలిగి, సాహిత్య సంస్కారముతో వెలిగి ధన్యుఁడయినారు. మా "తిరునగరి"

"బరకగా ఉండే పాత కాలపు పళ్ల పొడులు మీ చిగుళ్లకు పళ్లకు చెరుపు చేస్తాయి..."

కాల్గేట్ టూత్ పౌడరుతో మీ చిగుళ్లను, పళ్లను కాపాడుకోండి. చెడు శ్వాసను అరికట్టండి!

పాతకాలపు బరకగా ఉండే పళ్ల పొడులు మీ చిగుళ్లకు, దంతాలకు చెరుపు చేస్తాయి, పళ్లపై మండే ఎనామెలును అరగదీస్తాయి. కాల్గేట్ టూత్ పౌడరు అతి మెత్తగా ఉంటుంది. దాని లోపల మనపు నిచ్చు పదార్థం మీ పళ్ల మీది పాచి పొరలను తొలగిస్తుంది. పాచిని తెల్లగా శుభ్రంగా చేస్తుంది. అది మీ చిగుళ్లను మృదువుగా తోముతుంది. కాల్గేట్ లోని పుష్కలమైన మరుగు నిచ్చే ద్రవ్య పళ్ల సందుల లోనికి చొచ్చుకొనిపోయి చెడు వాసనను, దంతక్షయ కారకములైన సూక్ష్మక్రిములను తొలగిస్తుంది. అందువల్లనే, కాల్గేట్ టూత్ పౌడరు చెడు శ్వాసను తక్షణమే అరికట్టి దంతక్షయమును నివారిస్తుంది. దాని చల్లని, తీల్లాసకరమైన రుచిని మీరెంతో మెచ్చుకుంటారు కూడా!

...పాడుపైన అధునాతన దంత సంరక్షణ ఉండగా, పాత కాలపు పళ్ల పొడి వాడటం దేనికి!

మీ కుటుంబం కోసం, ఏకానమీ సైజు కాల్గేట్ టూత్ పౌడరు కొనండి ఈ నాడే! నెలల తరబడి వస్తుంది దొక దబ్బా!

TP. 8.19 TL

ఇంకో బిడ్డ కావాలనుకునే ముందు

ఆలోచించండి

ఇప్పుడున్న బిడ్డ సంరక్షణ గురించి శ్రద్ధ వహించరూ?

జీవనాధారమైన పాలు, దుస్తులు, ఆట వస్తువులు, పుస్తకాలు....మీరు ఇవన్నీ ఆమెకు కావాలనుకునేవి. అయితే ఇంకో బిడ్డ అప్పుడే పుట్టనున్నమవుతే, ఇది సాధ్యపడక పోవచ్చు. అందుకని మరోబిడ్డ అంత త్వరితంగా అక్కరలేదని అనుకోరూ?

ప్రపంచమంతటా లక్షలాది దంపతులు తప్పకుండా ఇదే అనుకుంటున్నారు. అన్ని విధాల సంసిద్ధంగా వుండేవరకూ, వారు ఇంకోబిడ్డ ఆగమనాన్ని వాయిదా వేసుకుంటున్నారు. మీరు కూడ నిరోధ్ సహాయంతో వారివలె చేసుకోవచ్చు. నిరోధ్‌ని వాడటం ఎంతో సులువు, సురక్షితమూ అవటంచేత, పురుషుల సంతాన నిరోధక రబ్బరు తొడుగుగా ప్రపంచమంతటా పేరు పొందింది. ఈ రోజే ఒక ప్యాకెట్టును ఎందుకు కొనకూడదు?

అన్ని చోట్ల 15 పైసల స్వల్పధరకే 3 తొడుగులు లభ్యమవుతున్నాయి. ఎందుకంటే దాని ధర ప్రభుత్వ సహాయం ద్వారా తక్కువగా వుంచబడింది.

ఇంకో బిడ్డ కావాలనుకునేవరకూ,

నిరోధ్ వాడండి.

లక్షలాది ప్రజలు కోరుతున్న సురక్షితమైన, సుఖమైన సంతాన నిరోధక తొడుగు.

అన్ని మందుల షాపులు, మందుల దుకాణాలు, కిరాణా దుకాణాలు, కిళ్ళీకొట్లు మొదలగు చోట్ల అమ్మబడుతుంది.